తాంసి: పొన్నారి గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు వన్నెల అశోక్

సొనాల: పార్డి-కె లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తాంసి: తలమడుగులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

బోథ్ అభ్యర్థి అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తున్న జడ్పీటీసీ సంధ్యారాణి

- నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్
- గ్రామాల్లో విస్తృత ప్రచారం

బోథ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 20: బోథ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. సిరికొండ మండలకేంద్రంలో బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే, చిన్‌మన్ ప్రాజెక్టును మళ్లీ రీ డిజైన్ చేయించి, మండలాన్ని సస్యశ్యామలం చేస్తానన్నారు. ప్రతి ఇంటికీ తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించి, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఇచ్చోడ నుంచి ఇంద్రవెల్లి వరకు డబుల్ రోడ్డు వేయిస్తానని హామీనిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. సర్పంచ్ పెంటన్న, ఉప సర్పంచ్ చందు, నాయకులు రాజన్న, పాల్గొన్నారు.

తాంసి: మాజీ ఎంపీ నగేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన ఉండం యువకులు

బోథ్ మండలకేంద్రంలో..

బోథ్, నవంబర్ 20: బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే విజయానికి సోపానాలు అని జడ్పీటీసీ సంధ్యారాణి అన్నారు. మండలకేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొమ్మిదిన్నరేండ్లలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను వివరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలకేంద్రంలోని గులజార్ కాలనీలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ అభ్యర్థి అనిల్ జాదవ్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటేసి అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు అల్లాకొండ ప్రశాంత్, ఎండీ ఇమ్రాన్, పొచ్చెర ఎంపీటీసీ, బొడ్డు శ్రీనివాస్, సలీం, రఫీ, ఆటో మల్లేశ్, ఆన్సర్, సాబీర్, అక్రమ్, ఓలీద్దీన్, ఇర్ఫాన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతే..

తాంసి, నవంబర్ 20: మోసకారి కాంగ్రెస్‌ను నమ్మొద్దని, నమ్మి ఓటేస్తే అధోగతి తప్పదని జడ్పీటీసీ తాటిపల్లి రాజు హెచ్చరించారు. సోమవారం పొన్నారి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు వన్నెల అశోక్‌తో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ ముచ్చ రేఖారఘు, సర్పంచ్‌లు అండె అశోక్, అలాలి జ్యోతి, నర్సింగ్, సదానందం, వెంకన్న, తూర్పుబాయి యశ్వంత్, కుంట సరిత కేశవ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లింగారెడ్డి, లక్ష్మీపతి, చంద్రయ్య, మహేందర్, కాంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కీర్తి అరుణ్‌కుమార్, రజినీకాంత్ రెడ్డి, వెంకట రమణ, రాంచందర్ రెడ్డి, సిరిగిరి దేవేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు దయానంద్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో యువకుల చేరిక

తాంసి(తలమడుగు), నవంబర్ 20: తలమడుగు మండలంలోని ఉండం గ్రామానికి చెందిన యువకులు మాజీ ఎంపీ గొడాం నగేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి మాజీ ఎంపీ ఆహ్వానించారు. పార్టీలో చేరిన జమాల్, నర్సింహులు, షారూఖ్, నసీర్, సలీం, అక్రమ్, మహబూబ్, మహ్మద్ సల్మాన్, కలీం, అఫ్రిద్, ప్రశాంత్, ఆసిఫ్, అశ్వక్, రహీం మౌలానా, తదితరులు చేరారు. కార్యక్రమంలో సీనియర్ జిల్లా నాయకులు కనపర్తి చంద్రకాంత్, మాజీ జడ్పీటీసీ జక్కుల ప్రభాకర్, బొండ్ల వెంకటస్వామి, మాజీ వైస్ ఎంపీపీ స్వామి పాల్గొన్నారు. తలమడుగు మండల కేంద్రంలో కూ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటు వేసి అనిల్ జాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ వెలుగు చంటి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడోసారి బీఆర్ఎస్‌దే గెలుపు

సొనాల,నవంబర్ 20: సొనాల మండలంలోని పార్డి-(కె), గొల్లాపూర్ గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. రాష్ట్రంలో 24 గంటల ఉచిత కరెంటు, రైతు బీమా, రైతు రుణమాఫీ, కేసీఆర్ కిట్‌తో పాటు అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అందుకు అనిల్‌జాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మణ్ సింగ్, సొనాల బీఆర్ఎస్ కమిటీ అధ్యక్షులు సోమన్న, ఏఎంసీ డైరెక్టర్ అమృత్ రావ్, రాథోడ్ రాయలు, పూనమ్ సింగ్, కరణ్ సింగ్, విజయ్ సింగ్, రాం చందర్, రవీందర్, సోన్ సింగ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి యూత్..

బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్, ఎంపీపీ తుల శ్రీనివాస్ సమక్షంలో సొనాల మండలంలోని దేవుల్ నాయక్ తండా గ్రామ ఉప సర్పంచ్ రాథోడ్ ప్రశాంత్‌తో పాటు రాథోడ్ సచిన్, రాథోడ్ సురేశ్, ఆడె సునీల్, ఆడె శేఖర్, రాథోడ్ దిలీప్, రాథోడ్ వినోద్, రాథోడ్ వకీల్ బీఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం సాయంత్రం నేరడిగొండలోని తన నివాసంలో జాదవ్ అనిల్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు అభిలాష్, సుధీర్ రెడ్డి, హరీష్, జాదవ్ కృష్ణ, జాదవ్ బాబులాల్, రాథోడ్ ప్రదీప్, జాదవ్ ముకుంద్, రాథోడ్ భీంరావ్, సకారం, రోహిదాస్ పాల్గొన్నారు. బజార్‌హత్నూర్, నవంబర్ 20: మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. యువజన సంఘం అధ్యక్షుడు డుబ్బుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. నాయకులు జనార్దన్, సురేశ్, పాండురంగ్, వినోద్, సుకుమార్, తదితరులున్నారు.

బోథ్: బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తున్న పార్టీ మైనార్టీ నాయకులు

బజార్‌హత్నూర్: బీఆర్ఎస్ తరపున ప్రచారం చేస్తున్న యువజన నాయకులు

ఓటరు స్లిప్పుల పంపిణీ

ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న బీఎల్వోలు

ఇచ్చోడ, నవంబర్ 20: మండలకేంద్రంలోని ఆయా కాలనీల్లో బీఎల్వోలు, గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నూర్‌సింగ్, బీఎల్‌వోలు మోహన్, కాలాబాయి, ఈవో సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

కార్తీక సోమవారం పూజల్లో డీఎస్పీ

పూజల్లో పాల్గొన్న డీఎస్పీ ఉమేందర్

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 20: కార్తీక మాసం సోమవారం సందర్భంగా సంజయ్‌నగర్ కాలనీలోని శివాలయంలో బ్రహ్మ ముహూర్తంలో ఆలయ ప్రధాన అర్చకులు వివేక్ స్వామి, వేద పండితులు గొంగళ్ల ప్రవీణ్ స్వామి వేదమంత్రోచ్చారణల నడుమ శివునికి రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన జరిపి కాగడ హారతులు జరిపించారు. డీఎస్పీ ఉమేందర్ పాల్గొని శివుడికి అభిషేకం చేశారు. కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.